# శైలజ సేవలు ప్రశంసనీయం

- ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రజాక్
- పదవీ విరమణ ఉద్యోగినికి కంచర్ల శైలజనీ సన్మానించిన కార్మిక సంఘాల నాయకులు



**కొత్తగూడెం, జూన్28(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా జిఎం కార్యాలయంలో ఆఫీస్ డిప్యూటీ సూపర్డెంట్‌గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన కంచర్ల శైలజ సేవలు ప్రశంసనీయమని కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షులు ఎండి రజాక్ ప్రశంసించారు. శుక్రవారం నాడు జిఎం కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ సన్మాన సభలో అన్ని కార్మిక సంఘాల నాయకులు శాలువా పుష్పగుచ్ఛం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగినిగా తమ బాధ్యతలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తూనే సామాజిక కార్యక్రమాలలో తమ వంతు సహకారాన్ని అందించారని, వృద్ధాశ్రమాలకు గొత్తి కోయిల గ్రామాలకు ఆమె ఎనలేని సేవలు చేశారని సహోద్యోగులతో సత్స సంబంధాలు కలిగి ఉండటమే కాకుండా కుల మతాలకతీతంగా అందరిని కుటుంబ సభ్యురాలిగా అందరినీ ఆమె ఆదరించారని, అను ఆమెను అక్క బావ అని సంబోధిస్తానని అంతటి అనుబంధం తమదని శైలజ కుటుంబ సభ్యులతో తమ అనుబంధాలను నెమరు వేసుకున్నారు,ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు, ఆమె విశ్రాంతి జీవితం ఆనందమయం కావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు, ఏఐటీయూసీ నాయకులు ఏ సురేందర్, సిఐటియు నాయకులు వి వెంకటరత్నం, ఐ ఎఫ్ టి యు నాయకులు నా సర్ పాషా, మరియు బోళ్ళ కుమారస్వామి, సంతోష్ చరణ్, ఏ రాజశేఖర్, ఎం నరసింహారావు ఎస్ శరత్ తదితరులు పాల్గొన్నారు.








## ఘనంగా కొల్లు పద్మ మనవడి పుట్టిన రోజు వేడుకలు

**పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.10వేలు అందజేత**

**కొత్తగూడెం, జూన్28(కెరటం ప్రతినిధి)**



ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మ, కొండలరావు దంపతుల చిన్న కుమారుడు కొల్లు సంతోష్ నాగమణిల ముద్దుల తనయుడు కొల్లు లోహితాక్ష్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం తమవంతుగా 10,000 రూపాయలు ఆలయ కమిటీ వారికి అందజేశారు. అలాగే స్కూల్ లెవెల్ మూడు, నేషనల్ లెవెల్‌లో మూడు మొత్తం ఆరు మెడల్స్ సాదించిన కొల్లు పద్మ కొండలరావుల ముద్దుల మనవడు కొల్లు లోహితాక్ష్‌కి ఆలయ పండితులు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, బాగా చదువుకుని అమ్మ నాన్నల ఆశయం నెరవేరాలని ఆశీర్వదించారు. కొల్లు వారి ఫ్యామిలీ పెద్దమ్మ పెద్దనాన్న కొల్లు సంపత్ కుమార్ పావని అక్కలు పవిత్ర, యషిక, అన్న వరసురజ్, తమ్ముడు కియాన్స్, మామలు, అత్తలు ,అమ్మమ్మ, లు తాతయ్య, లు కొల్లు వారి కుటుంబ సభ్యులు అబిమానులు పుట్టినరోజు శు భాకాంక్షలు ఆశీస్సులు తెలుపుతూ ఇట్లాంటి మెడల్స్ ఇంకా ఇంకా సాధించాలని నానమ్మ తాతయ్య అమ్మ నాన్న ల కోరిక నెరవేర్చాలని ఆకాంక్షించారు.

## హైదరాబాద్‌లో 'క్యూబిక్' స్టోర్ ప్రారంభం

**హైదరాబాద్, జూన్28(కెరటం ప్రతినిధి)**

సంప్రదాయం, ఆధునికతకు పేరుగాంచిన సరికొత్త వస్త్ర ప్రపంచం 'క్యూబిక్' స్టోర్ ను హైదరాబాద్‌లోని బంజారా హిల్స్ లో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త పింకీ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంప్రదాయం, ఆధునికతకు ఈ స్టోర్ అద్దం పడుతుందన్నారు. నాణ్యమైన వస్త్రాలను, సరసమైన ధరలకు వినియోగదారులకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా క్యూబిక్ యజమాని గురీందర్ సింగ్ మాట్లాడుతూ లగ్జరీ, స్టైల్ కు క్యూబిక్ పెట్టింది పేరన్నారు. ఇది రెండో స్టోర్ అన్నారు. 2011లో బృందా సచ్‌దేవ్ తో కలిసి ప్రారంభించామన్నారు. ఈ స్టోర్ 32 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందన్నారు. రెండు అంతస్తుల్లో ఉన్న ఈ స్టోర్ డిజైన్, విలాసవంతమైన ఇంటీరియర్స్, అధునాతన వాతావరణంతో బ్రాండ్ సారాంశాన్ని కళ్లకు కడుతుందని తెలిపారు.

## వరకట్న వేధింపు కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**కొత్తగూడెం లీగల్, జూన్28(కెరటం ప్రతినిధి)**

భార్యను అదనపు కట్నం కొరకు వేధింపులకు గురిచేసిన భర్తకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం 3వ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వి.శివ నాయక్ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి.. పాల్వంచకు చెందిన చైతన్యతో 2003లో రుద్రంపూర్‌కు చెందిన కాలం సుధాకర్ రావుతో వివాహం జరిగింది. వివాహ సమయంలో కట్నంగా లక్షన్నర రూపాయలు నగదు, అరతులం బంగారం, ఒక టూ వీలర్, ఆడబిడ్డ కట్నం 25000, కుటుంబానికి సరిపడా వస్తువులు ఇచ్చారు. వివాహం జరిగిన ఒక నెల వరకు ఆ దంపతులు బాగానే ఉన్నారు. తర్వాత తన భార్యను భర్త వేధింపులు గురి చేయడం మొదలుపెట్టాడు. తన భర్త, అత్త లక్ష్మీకాంతమ్మ తన ఆడబిడ్డ మారే పద్మల ప్రోత్సాహంతో వేధించేవాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన కుటుంబ సభ్యులని ఎవరిని కలవనిచ్చేవాడు కాదని, బాగా తాగి వచ్చి చంపుతానని బెదిరించేవాడు అని బాధితురాలు తెలిపింది. తన తండ్రి 2011లో సింగరేణి కాలరీస్ కంపెనీ నుండి రిటైర్డ్ అవ్వగా 5 లక్షల అదనపు కట్నం తెమ్మని డిమాండ్ చేశాడని, 2017 డిసెంబరు 28న ఇంటి చుట్టూ తిప్పి కొట్టాడని, తన పిల్లల్ని చంపుతానని బెదిరించాడు అని పాల్వంచ టౌన్ పీఎస్‌లో అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డికి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్‌షీటు దాఖలు చేశాడు. కోర్టులో ఆరుగురి సాక్షులను విచారించిన అనంతరం కాలం సుధాకర్ రావు పై నేరము రుజువైనదని కోర్టు భావించి అతనికి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష, 5000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. తన అత్త లక్ష్మీకాంతమ్మ, తన ఆడబిడ్డ మోరే పద్మలపై నేరం రుజువు కానందున వారి కేసును కొట్టివేశారు. ప్రాసెక్యూషన్ తరఫున ఏపీపీ ఎన్.లావణ్య నిర్వహించగా లైజన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు పాల్వంచ పి. ఎస్. నుండి( కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.బాబు సహకరించారు.